క్లుప్తంగా

నేడు కార్మికులకు సెలవు

అనంతగిరి: మేడే సందర్భంగా బుధవారం కార్మికులకు సెలవు ప్రకటించినట్లు కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లాలో ఉన్న దుకాణాలు, సంస్థలు, ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న కార్మికులకు వేతనంతో కూడిన సెలవును మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మే 1న సెలవు ప్రకటిస్తూ కార్మిక శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

పోలింగ్ రోజు బూత్ కమిటీ కీలకం

బీజేపీ జిల్లా నాయకుడు కొండా విశ్వజిత్‌రెడ్డి



మాట్లాడుతున్న విశ్వజిత్‌రెడ్డి

మర్పల్లి: పోలింగ్ రోజు ఓటర్లను కేంద్రానికి తరలించి బీజేపీకి ఓట్లు వేయించడంలో బూత్ కమిటీ సభ్యులే కీలకమని పార్టీ జిల్లా నాయకుడు కొండా విశ్వజిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ మర్రి చెన్నారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో 27 గ్రామ పంచాయతీలలోని 54 బూత్ లెవల్ పార్టీ సభ్యులకు పోలింగ్ రోజు అనుసరించే విధానంపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ బూత్ లెవల్ పార్టీ సభ్యులు ప్రతి ఓటర్‌ను కలిసి చెవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశం, రామేశ్వర్‌రెడ్డి, లక్ష్మణ్, నర్సింహారెడ్డి, శ్రీధర్ రెడ్డి, మధుకర్, శ్రీకాంత్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

నియామకం

తాండూరు టౌన్: బీఆర్‌ఎస్ తాండూరు పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మహ్మద్ యూనుస్‌ను నియమించారు. ఈమేరకు మంగళవారం మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తన కార్యాలయంలో యూనుస్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనుస్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రోహిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపించండి

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకట్రాములు

అనంతగిరి: బీజేపీ అధికారంలో ఉంటూ బడా కార్పొరేట్ కంపెనీలకే లబ్ధి చేకూర్చిందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు వెంకట్రాములు ఆరోపించారు. వికారాబాద్‌లో మంగళవారం సీపీఎం పార్టీ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీని ఈసారి అధికారంలోకి రానివ్వకుండా అందరం సంఘటితంగా పోరాడాలన్నారు. బీజేపీని ఓడించి, లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలన్నారు. కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మైపాల్, నాయకులు వెంకటయ్య, రామకృష్ణ, చంద్రయ్య, రేణుక, పుష్ప, అమృత, శ్రీనివాస్, మాసయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తాం



దోమ: గేట్‌వాల్‌కు మరమ్మతు చేయిస్తున్న అధికారులు

దోమ: గ్రామాలలో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఎంపీడీఓ మహేశ్‌బాబు అన్నారు. మంగళవారం దోమ మండల పరిధిలోని గొడుగోనిపల్లి, మోత్కూర్, తదితర గ్రామాలలో ఆయన పర్యటించి నీటి సమస్యలను పరిశీలించి, మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన తమ దృష్టి తీసుకురావాలన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

దౌల్తాబాద్: మండలంలోని కుదురుమళ్ల, సంగాయిపల్లి గ్రామాల్లో ఉపాధి పనులను ఎంపీడీఓ విజయలక్ష్మి పరిశీలించారు. చెరువులో ఒండ్రుమట్టి పనులు చేస్తున్న కూలీలకు పనుల దగ్గరకు వెళ్లి వసతులపై ఆరా తీశారు.

జినుగుర్తిలో బొడ్రాయి పండగ

తాండూరు రూరల్: మండల పరిధిలోని జినుగుర్తిలో బొడ్రాయి ప్రతిష్ఠాపన మంగళవారం వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి బోనంతో మహిళలు తరలివచ్చి అమ్మవారిని నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

10లో పేదింటి బిడ్డల ప్రతిభ

రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో వికారాబాద్ జిల్లా అట్టడుగున నిలిచింది. కానీ, పలు ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్ విద్యార్థులు మెరుగైన ప్రతిభ చాటారు. పాఠశాలలో ఉన్న అరకొర వసతులను సద్వినియోగం చేసుకొని పేదింటి బిడ్డలు ఉత్తమ జీపీఏలతో మెరిశారు.

మోమిన్‌పేటలో 55.5 శాతం ఉత్తీర్ణత

మోమిన్‌పేట: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో 55.5శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల పరిధిలోని 13 ఉన్నత పాఠశాలలో 401 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 223 మంది విద్యార్థులు పాసైయ్యారు.

యాలాలలో 52 శాతం ఉత్తీర్ణత

యాలాల: పదో తరగతి ఫలితాల్లో యాలాల మండలంలో 52 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని పది ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్‌తో పాటు మరో రెండు ప్రైవేటు పాఠశాలలున్నాయి. మొత్తం 592 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 309 మంది ఉత్తీర్ణత సాధించారు.

బషీరాబాద్‌లో 35 శాతం..



ప్రార్థన (9.3), జెడ్పీహెచ్ఎస్, యాలాల



నందిని (8.7), జెడ్పీహెచ్ఎస్, రాస్నం

బషీరాబాద్ మండలంలో 12 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు ఒక మోడల్ స్కూల్ ఉంది. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో 506 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 182 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.



మధులత(8.7), జెడ్పీహెచ్ఎస్, రాస్నం

టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్‌లో ఉత్తమ ఫలితాలు

బంట్వారం: పదో తరగతి పరీక్షల్లో టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ బంట్వారం విద్యార్థులు సత్తా చాటారు. విడుదలైన ఫలితాల్లో స్కూల్‌లోని 82 మంది విద్యార్థులకు గానూ 80 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తంగా 98 శాతం ఉత్తీర్ణత సాధించడంపై ఎంఈఓ చంద్రప్ప, పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి సంతృప్తి వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించారు.

మర్పల్లిలో 56 శాతం ఉత్తీర్ణత



మీనాక్షి (9.5) మోడల్ స్కూల్, పట్లూర్



పావని (9.3) మెడల్ స్కూల్, పట్లూర్

మర్పల్లి: మర్పల్లి మండలంలో 56 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి విద్యాసాగర్ తెలిపారు. మండలంలో 12 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాల, ఎస్టీ ఆశ్రమ గురుకుల పాఠశాలకు చెందిన 400 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 225 మంది ఉత్తీర్ణులయ్యారు.

పూడూరులో 53.3 శాతం

పూడూరు: పదో తరగతి ఫలితాల్లో మండల పరిధిలోని పలు పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలో 12 పాఠశాలల్లో 448 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 239 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ హరిశ్చందర్ తెలిపారు. ఎన్కేపల్లి టీఎస్ఎంఎస్ మోడల్ స్కూల్‌కు చెందిన సాధియా ఇస్మాయిల్ 9.5, పూడూరు జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన వర్షిత 9.2, కద్మూరు జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన గీతిక 9 జీపీఏ సాధించారు.



భానుప్రియ (9.8) గురుకులం, తాండూరు



శృతి (9.8) గురుకులం, తాండూరు



స్వాతి (9.8) గురుకులం, తాండూరు



వైష్ణవి (9.7) గురుకులం, తాండూరు

సత్తా చాటిన గురుకుల విద్యార్థినులు

తాండూరు టౌన్: పదో తరగతి ఫలితాల్లో తాండూరు పట్టణ శివారులోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు. 99 శాతం ఉత్తీర్ణత సాధించామని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో 62 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 38 శాతం ఉత్తీర్ణత సాధించారు.

బంట్వారం మండలంలోని 5 జెడ్పీహెచ్ఎస్, టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్, మోడల్ స్కూల్, కేజీబీవీ స్కూళ్లలో మొత్తం 296 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా వీరిలో 194 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కోట్‌పల్లి మండలానికి సంబంధించి 5 జెడ్పీహెచ్ఎస్, ఒకటి కేజీబీవీ పాఠశాలలకు చెందిన 173 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 87 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.



కీర్తన (9.8), టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్, బంట్వారం



పూజిత (9.7) టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్, బంట్వారం



గాయత్రి (9.5) మోడల్‌స్కూల్, బంట్వారం



స్మృతిలయ (9.5) మోడల్‌స్కూల్, బంట్వారం

దోమలో 59 శాతం



శృతికృష్ణ (9.2) జెడ్పీహెచ్ఎస్, దాదాపూర్



సింధూజ (9.0) జెడ్పీహెచ్ఎస్, మోత్కూర్

దోమ : పదో తరగతి పరీక్షల ఫలితాల్లో పలువురు విద్యార్థులు సత్తాచాటారు. దోమ మండల వ్యాప్తంగా 59 శాతం ఉత్తీర్ణత సాధించారని ఏంఈఓ హరిశ్చందర్ తెలిపారు.

ధారూరులో 40 శాతం ఉత్తీర్ణత

ధారూరు: ధారూరు మండలంలోని 9 ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలు రాసిన 312 మంది విద్యార్థుల్లో 125 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. మండలంలో ఉత్తీర్ణత 40 శాతానికి దిగజారింది.



స్పందన (8.8), జెడ్పీహెచ్ఎస్, కుక్కింద

పెద్దేముల్ 45 శాతం

పెద్దేముల్: మండలంలో 11 ఉన్నత పాఠశాలల్లో మొత్తం 506 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 228 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 45 శాతం ఫలితాలు వచ్చాయి.

పరిగిలో 77.9 శాతం



కార్తిక్ (9.8) గురుకులం, పరిగి



చరణ్‌కుమార్ (9.2) ఉన్నత పాఠశాల, పరిగి

పరిగి: పదో తరగతి ఫలితాలల్లో గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. మంగళవారం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో మండలంలో మొత్త 11 జెడ్పీ పాఠశాలలు, ఒక కేజీబీవి, మోడల్ స్కూల్, మహాత్మజ్యోతి రావుపూలే బాలుర, బాలికల గురుకులు, సాంఘిక సంక్షేమ పాఠశాలలు మొత్తం 18 పాఠశాలల్లో కలిపి 935 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 729 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మండల వ్యాప్తంగా 77.9 శాతం ఉత్తీర్ణత వచ్చింది.

పదిలో బాలికలదే హవా

కొడంగల్: మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. మండలంలో 57 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. మొత్తంగా 533 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు రాశారు. అందులో 295 మంది పాసయ్యారు. అందులో 219 మంది బాలికలు ఉండగా 76 మంది బాలురు ఉన్నారు.

నవాబుపేటలో 52 శాతం

నవాబుపేట: మండలంలోని 11 ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, ఆదర్శ పాఠశాల్లో పదో తరగతి పరీక్షలో 292 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో 154 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలో బీసీ వెల్ఫేర్ మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించగా చివరి స్థానంలో నారెగూడ జెడ్పీ పాఠశాల నిలిచింది.

దౌల్తాబాద్‌లో 62.36శాతం

దౌల్తాబాద్: మండలంలోని ఆయా ఉన్నత పాఠశాలల్లో పది ఫలితాల్లో 62.36 శాతం ఉత్తీర్ణత సాధించారు. దౌల్తాబాద్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 60శాతం, చల్లాపూర్ ఉన్నత పాఠశాలలో 55శాతం, బాలంపేట ఉన్నత పాఠశాలలో 62శాతం, గోకఫసల్‌వాద్‌లో 83శాతం, బిచ్చాల పాఠశాలలో 68శాతం, చంద్రకల్ పాఠశాలలో 31శాతం, కేజీబీవీలో 58శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు.



అక్షయ (9.3), జెడ్పీహెచ్ఎస్, దౌల్తాబాద్

41 శాతమే ఉత్తీర్ణత

తాండూరు రూరల్: మండలం పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వెనకబడింది. జినుగుర్తిలో 30 మంది విద్యార్థులకు 13 మంది, చెంగోల్‌లో 55 మంది విద్యార్థులకు 31 మంది ఉత్తీర్ణత సాధించారు. బెలకటూర్‌లో 24 మందికి 8 మంది, మల్కాపూర్‌లో 77 మందికి 28 మంది విద్యార్థులు, కరన్‌కోట్‌లో 79 మంది విద్యార్థులకుగాను 26 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ వెంకటయ్య తెలిపారు. తాండూరు మండలంలో మొత్తం 41 శాతం మాత్రమే ఉత్తీర్ణత నమోదయింది.

ఉత్తీర్ణత అంతంతే

బొంరాస్‌పేట: ఉమ్మడి బొంరాస్‌పేట మండలంలో ఈసారి పదో తరగతి ఫలితాలు అసంతృప్తిని చ్చాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో పాటు కేజీబీవీ ఆశ్రమ ఎంజేపీ పాఠశాలలు మొత్తం 9 ఉన్నాయి. వీటిలో 579 మంది విద్యార్థులకు గానూ 398 మాత్రమే ఉత్తీర్ణులయ్యారు.

'పది'లో ప్రతిభావంతులు

కొడంగల్ రూరల్: మండలంలోని రుద్రారం జెడ్పీహెచ్ఎస్‌లో 38 మంది విద్యార్థులకుగాను 22 మంది విద్యార్థులు 57.89శాతం ఉత్తీర్ణత సాధించారు. అంగడిరాయిచూర్ జెడ్పీహెచ్ఎస్‌లో 40మంది విద్యార్థులకుగాను 17మంది విద్యార్థులు 44శాతం ఉత్తీర్ణత, రావులపల్లిలో 58 మంది విద్యార్థులకుగాను 29మంది 50 శాతం ఉత్తీర్ణత, పెద్దనందిగామలో 19మంది విద్యార్థులకుగాను 14మంది 73.68 శాతంతో, హస్నాబాద్‌లో 70 మంది విద్యార్థులకుగాను 30 మంది 43శాతంతో ఉత్తీర్ణత, కేజీబీవీలో 39మంది విద్యార్థులకుగాను 31మంది 82శాతం ఉత్తీర్ణత సాధించారు.

బీసీ గురుకులంలో వంద శాతం ఉత్తీర్ణత

మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాలలో 67మంది విద్యార్థులకుగాను 67 మంది (వంద శాతం) ఉత్తీర్ణత సాధించారు. గిరిజన గురుకుల పాఠశాలలో 67మంది విద్యార్థులకు గాను 65 మంది 97శాతం ఉత్తీర్ణత సాధించారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో 30 విద్యార్థులకుగాను 27మంది 90శాతం ఉత్తీర్ణత, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్(ఎస్సీ గురుకులం)లో 69 మంది విద్యార్థులకుగాను 59మంది విద్యార్థులతో 86శాతం ఉత్తీర్ణత సాధించారు.



సునీల్(9.8), గురుకులం; వినయ్(9.8), గురుకులం; మనీస్‌కుమార్(9.7), గురుకులం; రమేష్(9.7), గురుకులం; గురుమూర్తి(9.7), గురుకులం



శ్రీహరి (9.7), గురుకులం; మనోజ్‌కుమార్ (9.7), గురుకులం; శ్రీకాంత్‌రెడ్డి (9.3), జెడ్పీహెచ్ఎస్, రావులపల్లి; స్పందన (9.2), కస్తుర్బా, కొడంగల్; నందిని(9.2), జెడ్పీహెచ్ఎస్, రావులపల్లి

గురుకులాల్లో దీపికలు

అనంతగిరి: వికారాబాద్‌లోని సంఘం లక్ష్మిబాయి గురుకుల పాఠశాల బాలికలు పది ఫలితాల్లో సత్తా చాటారు. 78 మంది పరీక్షలు రాయగా 77మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపల్ రమణమ్మ తెలిపారు. కొత్తగడి టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల పాఠశాలలో 93.67 శాతం ఉత్తీర్ణులయ్యారు. అనంతగిరిపల్లి టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ బాలుర గురుకులంలో 75 మంది పరీక్ష రాయగా 66మంది పాసయ్యారని ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శివారెడ్డిపేట మైనార్టీ బాలికల గురుకులంలో నుసరత్ బేగంకు అత్యధికంగా 9.8 జీపీఏ వచ్చిందని ప్రిన్సిపల్ అనూష తెలిపారు. శివారెడ్డిపేటలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో తబ్రేజ్‌కు అత్యధికంగా 9.7 జీపీఏ వచ్చిందిన ప్రిన్సిపల్ ఫకీరా రాత్లావత్ తెలిపారు.



అనూష (9.8) గురుకులం, వికారాబాద్



సుప్రియ (9.8) గురుకులం, వికారాబాద్



నుసరత్‌బేగం (9.8) గురుకులం, శివారెడ్డిపేట



తబ్రేజ్ (9.7) గురుకులం, శివారెడ్డిపేట



పూజిత (9.7) కేజీబీవీ, వికారాబాద్



మేఘన (9.5) టీఎస్‌డబ్ల్యూఆర్, కొత్తగడి



శ్రీశైలం (9.5) టీఎస్‌డబ్ల్యూఆర్, అనంతగిరిపల్లి



అనోక్‌రాజ్ (9.5) టీఎస్‌డబ్ల్యూఆర్, అనంతగిరిపల్లి

బీజేపీతోనే సుభిక్షమైన పాలన

- మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్యారెడ్డి
- కాషాయ నేతల ఇంటింటి ప్రచారం

కుల్కచర్ల: మోదీ నాయకత్వంలోనే దేశంలో సుభిక్షమైన పాలన కొనసాగుతుందని బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సౌమ్యారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎత్తుకాల్వతాండ, టేకులతాండ తదితర గిరిజన తండాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. దేశ సమగ్రత, భద్రతను గురించి మోదీ విశేషమైన కృషి చేశారన్నారు. ప్రజలందరూ ఆలోచించి ప్రస్తుత ఎంపీ ఎన్నికల్లో ఓటు వేయాల్సిన అవసరం ఉందన్నారు. డబ్బులకుగాని, మోసపూరిత మాటలకు ఓటేస్తే దేశం ఇబ్బందికర పరిస్థితులకు నెట్టవేయబడుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మైపాల్, శ్రీనివాస్, గడుసు మైపాల్, హన్మంతు, నర్సింహారెడ్డి, రాజేందర్ నాయక్, వెంకట్‌నాయక్, వినోద్, రాంజీ తదితరులు పాల్గొన్నారు.

మోదీపైనే ప్రజల విశ్వాసం

యాలాల: ప్రధాని మోదీ నాయకత్వంపైనే దేశ ప్రజలు విశ్వాసంతో ఉన్నారని, రానున్న ఎన్నికల్లో బీజేపీకి భారీగా ఎంపీ స్థానాలు రావడం ఖాయమని యాలాల ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా అన్నారు. మండల పరిధిలోని పేర్కంపల్లి, పేర్కంపల్లితండా, ఎన్కెపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ప్రజల ఆశీర్వాదం మెండుగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాష్ట్రానికి ఇచ్చిన నిధుల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు శివకుమార్, సుదర్శన్‌గౌడ్, శంకర్‌రెడ్డి, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



యాలాల: ఎన్కెపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ

మళ్లీ అధికారం బీజేపీదే

అనంతగిరి: కేంద్రంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందని పార్టీ పట్టణ అధ్యక్షుడు నరోత్తంరెడ్డి అన్నారు. వికారాబాద్‌లోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం సుభిక్షంగా ఉండాలంటే నరేంద్రమోదీతో సాధ్యమని, అందుకే దేశ ప్రజలు ముందుగానే మోదీని మూడోసారి పీఎం చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు కేపీ రాజు, విజయభాస్కర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, శ్రీకాంత్, సతీష్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దులూర్‌లో ప్రచారం..

మండలంలోని సిద్దులూర్ గ్రామంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. పార్లమెంట్ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బీజేపీని ఆదరించి మోదీని మూడోసారి పీఎం చేయాలన్నారు. గ్రామాల్లో ఏ అభివృద్ధి పథకం చూసిన కేంద్రం నిధులతోనే నడుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌రెడ్డి, నరేష్, గోపాల్, శివ, రాకేష్, రాజు, రవికుమార్, నరసింహారెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



కుల్కచర్ల: ఎత్తుకాల్వ తండాలో ప్రచారం

మోదీ గ్యారంటీలే ప్రచార అస్త్రాలు

ధారూరు: బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా పార్టీ శ్రేణులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. మండలంలోని తరిగోపుల, నాగ్‌సాన్‌పల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. తండాలు, గ్రామాల్లో తిరుగుతూ ప్రధాని మోదీ గ్యారంటీలనే ప్రచారాస్త్రాలుగా వాడుతున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వివేకానందరెడ్డి, పాండుగౌడ్, రమేష్, రాజేందర్‌గౌడ్, సాయిగౌడ్, విశ్వనాథం, అనిల్‌గౌడ్, క్రిష్ణ, నర్సింహారెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



కుల్కచర్ల: ఘణాపూరంలో కూలీలతో మాట్లాడుతున్న నాయకులు



అనంతగిరి: ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి

కుల్కచర్ల: కేంద్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పార్టీ కుల్కచర్ల అధ్యక్షుడు ఆంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఘణాపురం గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొలాలలో పని చేస్తున్న ఉపాధి కూలీలతో ముచ్చటించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదని విమర్శించారు. ఎన్నికల్లో ఓట్లను అభ్యర్థించి ప్రజలను మోసం చేసేందుకు గ్రామాలలో తిరుగుతున్నారని, ఎట్టి పరిస్థితుల్లో వాళ్లను నమ్మకూడదని తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గోపాల్‌నాయక్, శ్రీనివాస్, అంజిలయ్య, జలీల్, బచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీ ఖాయం

అనంతగిరి: వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్రెపల్లి, శివారెడ్డిపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజులరమేష్ కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఎన్నికల్లో లాగా మున్సిపల్ నుంచి ఎంపీ రంజిత్‌రెడ్డికి భారీ మెజార్టీ అందిస్తామన్నారు. ఏ గడపకు వెళ్లిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడేది కాంగ్రెస్ పార్టీయన్నారు. కార్యక్రమంలో నాయకులు అనంత్ రెడ్డి, రమేష్‌కుమార్, వేణు, గాయత్రి, స్వాతి, మల్లికార్జున్, ప్రభాకర్‌రెడ్డి, రాజ్‌కుమార్, శివానందం, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

పథకాలను ప్రచారం చేయాలి

మర్పల్లి: రంజిత్‌రెడ్డి విజయం కోసం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు తమ వంతుగా ప్రచారం చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిఖిల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలోని గెస్ట్‌హౌస్‌లో మండల స్థాయి యూత్ కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే 5 పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని ఓటర్లకు వివరించాలన్నారు. మిగిలిన మరో పథకాలను ఎన్నికల తరువాత అమలు చేస్తామని చెప్పాలన్నారు. కార్యక్రమంలో యూత్ నాయకులు సాయి, రఘు, నందు తదితరులు పాల్గొన్నారు.